E69 NEWS

తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: JANGAON, HYDERABAD సంపుటి :01 సంచిక :341 ఆదివారం 22 నవంబర్ 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 04 వెల :05/-

కంపెనీలను తెచ్చేది గూండాయిజంతోనా?



మెటా కార్యాలయంపై దాడిని ఖండించిన కేటీఆర్

బ్రాండ్ హైదరాబాద్‌ను దెబ్బ తీశారంటూ ఫైర్

కాంగ్రెస్ గూండాయిజంపై కేటీఆర్ ఆగ్రహం

రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్న

మూడేళ్లలో ఒక్క కంపెనీ తెచ్చారా?

మెటా క్యాంపస్ భద్రతపై ఆందోళన

హైదరాబాద్‌పై నమ్మకం దెబ్బతిందంటూ విమర్శ

భారత్‌ను సైడ్ ప్లేయర్‌గా మార్చారు!

విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు

భారత్ సైడ్ ప్లేయర్‌గా మారిందంటూ వ్యాఖ్య

మోడీపై రాహుల్ ఘాటు ఆరోపణలు

పాక్ ఉగ్రవాదం ఆపితేనే చర్చలు

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

పాక్ అభిమాని అంటూ కౌంటర్

విదేశీ వేదికపై రాహుల్ వ్యాఖ్యల దుమారం



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): అమెరికాలోని చికాగో విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, ప్రొఫెసర్ రాబర్ట్ పేప్‌తో జరిగిన సంభాషణలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రపంచ వ్యవహారాల్లో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థాయి నుండి భారత్ వెనక్కి తగ్గి ఇప్పుడు ఒక 'సైడ్ ప్లేయర్' గా మిగిలిపోయిందని, ఒకవేళ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే, ట్రంప్, పుతిన్, జీ జిన్‌పింగ్ వంటి అగ్రనేతలతో పాటు మన ప్రధాని కూడా కీలక వేదికలపై సమఉజ్జీగా కూర్చునేవారని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ శక్తులకు తలొగ్గుతున్నారని, డొనాల్డ్ ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్ వంటి నేతలతో 'వ్యక్తిగత స్నేహం' ఉందన్న భ్రమలో ఉన్నారే తప్ప, భౌగోళిక రాజకీయాలు వ్యక్తిగత స్నేహాలతో నడవవని, దేశ ప్రయోజనాలను కేంద్రం తాకట్టు పెడుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికా, ఇరాన్‌లతో పాకిస్థాన్ చర్చలు జరుపుతుంటే భారత్ కేవలం చూస్తూ ఉండిపోవడం ఆశ్చర్యకరంగా ఉందని, గతంలో అలీన ఉద్యమానికి నాయకత్వం వహించిన స్థాయిని మనం తిరిగి అందుకోవాలని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ఆర్ఎస్ఎస్, బీజేపీ కలిసి దేశంలో ఆర్థిక, రాజకీయ శక్తిని కేంద్రీకరిస్తున్నాయని, 2014 తర్వాత బీజేపీ ఆర్థిక వ్యవస్థ అదానీ సంస్థతో కలిసిపోయి గుత్తాధిపత్యం సృష్టించిందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థలో లోపాల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, తనను భారతీయ విశ్వవిద్యాలయాలలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు.

తెలంగాణలో బీజేపీ ఆట షురూ..

కిషన్ రెడ్డి వార్నింగ్!

రేవంత్‌కు కిషన్ రెడ్డి గట్టి కౌంటర్ 2 లో

తెలంగాణలో బీజేపీ ఆట షురూ

8 ఎంపీ సీట్లపై కిషన్ రెడ్డి వ్యాఖ్య

రెండు ఎమ్మెల్సీలు బీజేపీ ఖాతాలోనే

కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు

ప్రజలు మార్పును కోరుకుంటున్నారన్న కిషన్

రాబోయే ఎన్నికల్లో కమలం వికసిస్తుందా?

బియ్యం ధరలకు సర్కార్ కళ్లెం!

కిలో ధర రూ.47 నుంచి రూ.82 వరకు

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

మిల్లర్లు, డీలర్లకు కొత్త నిబంధనలు

ప్రతి శుక్రవారం నిల్వల వివరాలు అప్‌డేట్

గోదాములు, వాహనాల్లో తనిఖీలకు ఆదేశాలు

అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతపై నిఘా

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం నిల్వలు, ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. బియ్యం ధరలు అధికంగా పెంచి విక్రయించకుండా, అక్రమ నిల్వలకు అడ్డుకట్ట వేసేందుకు కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజాపంపిణీ శాఖ జారీ చేసిన అనుమతి మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆదేశాలు వెలువరించింది. బియ్యం రకాలను బట్టి కిలో ధరలను రూ.47 నుంచి రూ.82 వరకు నిర్ణయించింది. వివిధ రకాల బియ్యాన్ని విక్రయించే వ్యాపారులు నిర్ణయించిన ధరల పరిమితులను పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. బియ్యం రకాలను బట్టి కిలోకు కనిష్ఠంగా రూ.47 నుంచి గరిష్ఠంగా రూ.82 వరకు ధరలు నిర్ణయించింది. ఈ ధరలకు మించి విక్రయాలు జరిపితే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. 2 లో

ఉగ్రవాద రహిత కశ్మీర్.. అమిత్ షా ప్రకటన!

35 ఏళ్ల తర్వాత ఉగ్రవాద రహిత కశ్మీర్ 2 లో

చివరి స్థానిక ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

కశ్మీర్‌లో ఉగ్రవాదులకు చోటు లేదన్న అమిత్ షా

ఉగ్రవాదంపై పోరులో కీలక మైలురాయి

ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పూర్తిగా కూల్చివేయడమే లక్ష్యం

కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయానికి పిలుపు

దేశవ్యాప్తంగా ఉగ్రవాద నిరోధక వ్యవస్థ బలోపేతం

అలిగితే కఠిన చర్యలు.. చంద్రబాబు హెచ్చరిక!

ఆదినారాయణరెడ్డి తీరుపై చంద్రబాబు అసంతృప్తి

పదవుల కోసం అలకలేంటని ప్రశ్న

అలిగిన నేతలకు చంద్రబాబు వార్నింగ్

వినకపోతే కఠిన చర్యలంటూ హెచ్చరిక

జడ్పీ ఛైర్మన్ పదవిపై వివాదం

20 నిమిషాల్లో రాజకీయాలు మారుస్తానన్న ఆది

రాజీనామాకు సిద్ధమంటూ సంచలన ప్రకటన 2 లో

గులాబీ జోరు కాంగ్రెస్ బేజారు!



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని, త్వరలోనే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతోందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ప్రతిరోజూ జరుగుతున్న భారీ చేరికలే ఇందుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించడంతో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని, ఏ సంస్థ, ఏ పార్టీ సర్వే నిర్వహించినా రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని తేలుతోందని బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తాము విమర్శలు చేయాల్సిన అవసరమే లేదని, సొంత కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆయనను తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఎద్దేవా చేశారు.

- కాంగ్రెస్‌పై కౌంట్‌డౌన్ మొదలైంది!
- మళ్లీ కేసీఆర్ శకమే.. హరీష్ ధీమా!
- కాంగ్రెస్ పాలనపై సొంత ఎమ్మెల్యేల తిరుగుబాటు!
- హైదరాబాద్ బ్రాండ్‌కు కాంగ్రెస్ దెబ్బ!
- తాగునీరు, కరెంట్ కష్టాలతో నగరం విలవిల!
- పరిశ్రమలు, శాంతిభద్రతల్లో సర్కార్ ఫెయిల్!
- వైద్యం, విద్య.. సంక్షేమానికి గ్రహణం!
- హామీలన్నీ హుష్.. ప్రజలకు నిరాశే మిగులు!
- బడే భాయ్-చోటే భాయ్.. తెలంగాణకు అన్యాయం!

వరంగల్‌కు మెగా సిటీ హంగులు!

రూ.20 వేల కోట్లతో అభివృద్ధి పనులు

భూగర్భ డ్రైనేజీకి ప్రత్యేక ప్రణాళిక

వరంగల్ కోట కందకం పునరుద్ధరణ

హనుమకొండలో బిజినెస్ డిస్ట్రిక్ట్

వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి

మురుగునీటి పునర్వినియోగానికి ప్రణాళిక

ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పురపాలక శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా పట్టణాలను అభివృద్ధి చేసే ప్రణాళికలపై చర్చించారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు (ఏఐఐబీ), జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుతో పాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో దాదాపు రూ.20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

మళ్లీ కరోనా కలకలం..

18 దేశాల్లో వైరస్ వ్యాప్తి



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): దేశంలో మరోసారి కరోనా కలకలం రేపుతోంది. నవంబర్ 8 నాటికి 18 దేశాల్లో కొత్త వేరియంట్ వ్యాప్తి ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. జేఎన్ 1 ఫ్యామిలీకి చెందిన పీజే 2.1 అనే కొత్త వేరియంట్‌ను డబ్ల్యూహెచ్ఓ పర్యవేక్షణలో ఉన్న వేరియంట్‌లలో చేర్చింది. కెనడా, అమెరికా లాంటి దేశాల్లో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు స్పష్టం చేసింది.

ఒవైసీపై రేవంత్ ఎటాక్.. వెనుక వ్యూహం ఇదేనా?

ఒవైసీపై రేవంత్ ఫైర్

యూపీ కూటమితో కాంగ్రెస్ కలవరం?

మైనారిటీ ఓట్లపై ఆందోళన

హైకమాండ్‌కు సంకేతాలా?

కాంగ్రెస్--ఎంఐఎం సఖ్యతకు పరీక్ష

జీహెచ్ఎంసీలో దోస్తీ ఉంటుందా?

రేవంత్ వ్యాఖ్యల వెనుక వ్యూహం?



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎంఐఎంతో సఖ్యతగా వ్యవహరిస్తూ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. ఒక్కసారిగా ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీని టార్గెట్ చేయడం రాజకీయంగా ఆసక్తికర పరిణామంగా మారింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు ఒవైసీ కూడా హిందూ, ముస్లిం ఓట్ల కోసమే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అమిత్ షాకు నిజంగా ఎంఐఎంపై అంత వ్యతిరేకత ఉంటే.. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఒవైసీని ఓడించాలని సవాల్ విసిరారు.

రాజగోపాల్‌కు ఢిల్లీ నుంచి పిలుపు!



నవంబర్ 23న బీఎం సందీప్‌తో భేటీ

రాష్ట్ర రాజకీయాలపై హైకమాండ్ ఆరా

సీఎం తీరుపై రాజగోపాల్ అసంతృప్తి

మంత్రి పదవిపై రాజకీయ ఉత్కంఠ

గాంధీభవన్‌లో కీలక సమావేశాలు

పార్టీ మార్పుపై రాజగోపాల్ స్పష్టత 2 లో

ఒవైసీపై రేవంత్ ఎటాక్.. వెనుక వ్యూహం ఇదేనా?

మొదటి పేజీ తరువాయి

అయితే ఇప్పటివరకు స్నేహపూర్వకంగా ఉన్న ఒవైసీపై రేవంత్ ఒక్కసారిగా విమర్శల దాడి చేయడం వెనుక అసలు వ్యూహం ఏమిటన్న చర్చ ఇప్పుడు రాష్ట్రంతో పాటు జాతీయ రాజకీయాల్లోనూ మొదలైంది.

యూపీ పొత్తే అసలు కారణమా?

ఉత్తరప్రదేశ్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఒవైసీ తీసుకున్న నిర్ణయమే రేవంత్ వైఖరిలో మార్పునకు కారణమై ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యూపీలో ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య గట్టి పోటీ నెలకొంటుందనే అంచనాల వేళ.. అసదుద్దీన్ ఒవైసీ, ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత చంద్రశేఖర్ ఆజాద్‌తో కలిసి 'సామాజిక్ పరివర్తన్ మోర్చా' పేరుతో కొత్త కూటమిని తెరపైకి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని మొత్తం 403 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ పరిణామం కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ముఖ్యంగా మైనారిటీ ఓట్లు చీలిపోవడం వల్ల బీజేపీకి పరోక్షంగా లబ్ధి చేకూరుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒవైసీ రాజకీయాలపై రేవంత్ బహిరంగంగా విమర్శలు గుప్పించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

హైకమాండ్‌కు సంకేతాలు పంపేందుకేనా?

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎంఐఎంతో సఖ్యత కొనసాగుతోంది. అసెంబ్లీలో ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు పలు సందర్భాల్లో ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తువస్తున్నారు. 2024లో సీఎం రేవంత్ రెడ్డి యూకే పర్యటనకు వెళ్లినప్పుడు ఒవైసీ సోదరుడు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కూడా ఆయనతో కలిసి వెళ్లారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రాజకీయ అవగాహన ఉందనే చర్చలు అప్పట్లో బలంగా వినిపించాయి. అయితే యూపీలో ఒవైసీ కొత్త కూటమి ఏర్పాటు చేసి ఎన్నికల బరిలోకి దిగడం కాంగ్రెస్ అధిష్ఠానికి అసంతృప్తి కలిగించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో ఎంఐఎంతో తమ సంబంధాలు కేవలం అంశాల ఆధారంగానే ఉంటాయని, పార్టీ ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఢిల్లీ పెద్దలకు స్పష్టం చేయాలనే ఉద్దేశంతోనే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారా? అనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ఎంఐఎంతో ఉన్న రాజకీయ సాన్నిహిత్యాన్ని జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారనివ్వకూడదన్న వ్యూహం కూడా ఇందులో ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దోస్తీ ఉంటుందా?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతూ వస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్‌కు దగ్గరగా ఉన్న ఎంఐఎం.. ఇప్పుడు పలు సందర్భాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తోంది. మరోవైపు బీఆర్ఎస్‌పై కూడా విమర్శలు గుప్పిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ తాజా వ్యాఖ్యలు కేవలం జాతీయ రాజకీయాలకు పరిమితమవుతాయా? లేక రాష్ట్రంలోనూ కాంగ్రెస్, ఎంఐఎం మధ్య సంబంధాలపై ప్రభావం చూపుతాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు ఈ రెండు పార్టీల రాజకీయ సంబంధాలకు కీలక పరీక్షగా మారే అవకాశం ఉంది. ఇప్పటివరకు కొనసాగిన సఖ్యత ఎన్నికల నాటికీ ఉంటుందా? లేక కాంగ్రెస్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందా? అన్నది చూడాలి. మొత్తంగా ఒవైసీపై రేవంత్ చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ విమర్శలకే పరిమితమా? లేక తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలోనూ కొత్త రాజకీయ వ్యూహానికి సంకేతమా? అనేది రానున్న పరిణామాలే తేల్చనున్నాయి.

రాజగోపాల్‌కు ఢిల్లీ నుంచి పిలుపు!

న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఢిల్లీ అధిష్టానం నుంచి కీలక ఆదేశాలు అందాయి. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కొత్త ఇన్‌చార్జ్‌గా నియమితులైన బీఎం సందీప్‌తో నవంబర్ 23వ తేదీన సమావేశం కావాలని హైకమాండ్ సూచించింది. ఈ మేరకు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ స్వయంగా రాజగోపాల్ రెడ్డికి ఫోన్ చేసి రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీస్తూ, సందీప్‌తో భేటీకి అందుబాటులో ఉండాలని కోరారు.

మంత్రి పదవిపై ఉత్కంఠ వేళ కీలక సమావేశం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కడం కష్టమేనని పార్టీ వర్గాల్లో మరియు రాష్ట్ర రాజకీయాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఈ వివాదాల నడుమ ఆదివారం (నవంబర్ 22) హైదరాబాద్‌కు వస్తున్న బీఎం సందీప్, గాంధీభవన్‌లో జరిగే పీఏసీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ), విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాల్లో పాల్గొననున్నారు. మరుసటి రోజైన సోమవారం (నవంబర్ 23) సందీప్‌తో జరగనున్న భేటీలో తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ తీరుపై ఉన్న అసంతృప్తిని ఆయన దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు తాను పార్టీ మారే ఆలోచనలో లేనని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని ఆయన తేల్చి చెప్పారు.

రెండు స్థానాలు.. రెండు పార్టీల వ్యూహం!

మొదటి పేజీ తరువాయి

అందుకని గులాబీ, కమలం నేతలు ఓ ప్లాన్ ప్రకారం గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు ఇప్పటి నుంచే వ్యూహరచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

బరిలోకి డమ్మీ అభ్యర్థులు?

రెండు స్థానాల్లో కాంగ్రెస్‌ను ఓడించి, చేరో స్థానంలో గెలవాలని ప్లాన్‌తో ఇరు పార్టీల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నట్లు అటు కమలం, ఇటు గులాబీ పార్టీ వర్గాల్లో సైతం డిస్కషన్ జరుగుతున్నది. రెండు స్థానాలకు అధికారికంగా అభ్యర్థులను ప్రకటిస్తారు. కానీ ఒక స్థానంలో మాత్రం డమ్మీ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఖమ్మం-నల్గొండ-వరంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ కేడర్ పనిచేసే విధంగా, మహబూబ్‌నగర్ -రంగారెడ్డి-హైదరాబాద్ స్థానంలో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం గులాబీ కేడర్ పనిచేసేవిధంగా అవగాహన కుదుర్చుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు ప్రచారం ఉంది. అందుకే ఇంతవరకు ఆ రెండు పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించలేదు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోటీ చేయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అలాగే ఖమ్మం-నల్గొండ-వరంగల్ స్థానం నుంచి బీఆర్ఎస్ తరుపున రాకేశ్ రెడ్డిని బరిలోకి దించేందుకు సిద్ధమైన గులాబీ పార్టీ క్షేత్ర స్థాయిలో ఓటు నమోదు కొనసాగిస్తున్నది. అయితే డమ్మీ అభ్యర్థిగా ఎవరిని బరిలోకి దించాలనే అంశంపైనే రెండు పార్టీల మధ్య తుది నిర్ణయం జరగలేదని, అందుకే అభ్యర్థుల ప్రకటనలో ఆలస్యం జరుగుతుందని చర్చ ఇరు పార్టీల కేడర్‌లో ఉంది.

తెలంగాణలో బీజేపీ ఆట షురూ.. కిషన్ రెడ్డి వార్నింగ్!



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో ఇకపై బీజేపీ ఆట మొదలవుతుందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పు కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిల్లో విమర్శలు గుప్పించారు. "రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే రాష్ట్రంలో బీజేపీ 8 ఎంపీ సీట్లను గెలుచుకుంది. అంతేకాకుండా, ఇటీవల జరిగిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బీజేపీనే విజయం సాధించింది. రాబోయే మరో రెండు ఎమ్మెల్సీ స్థానాలు కూడా బీజేపీ ఖాతాలోనే పడతాయి" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరును ప్రజలు పూర్తిగా అసహ్యించుకుంటున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. రానున్న రోజుల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు ఓటు వేసే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల నెరవేర్పు బీజేపీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, రాబోయే ఎన్నికల్లో కమలం వికసించడం ఖాయమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

మళ్లీ కరోనా కలకలం.. 18 దేశాల్లో వైరస్ వ్యాప్తి

మొదటి పేజీ తరువాయి

అయితే గతంలో వచ్చిన డేంజర్ వేరియంట్ల మాదిరిగా కాకుండా ఈ వేరియంట్ ముప్పు తక్కువగానే ఉండవచ్చని పేర్కొంది. కొత్త వేరియంట్‌కు సంబంధించిన తొలికేసు 2026 మే 2న కెనడాలోని ఒంటారియోలో నమోదైనట్టు తెలిపింది. ఇది క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించిందని, జూన్ 30న న్యూయార్క్‌లోనూ ఈ వేరియంట్ ను గుర్తించినట్టు తెలిపింది. ప్రస్తుతం ఈ వేరియంట్ కెనడా, అమెరికాతో పాటు స్పెయిన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో విస్తరిస్తున్నట్టు తెలుస్తోంది.

అలిగితే కఠిన చర్యలు.. చంద్రబాబు హెచ్చరిక!



న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. జడ్పీ చైర్మన్ పదవి ఇవ్వలేదని అలగటం ఏంటని ప్రశ్నించారు. పదవుల కోసం అలకలు సరికాదన్నారు. టీడీపీలో మూడు చోట్ల అసంతృప్తి, అలకలు ఉన్నాయని చెప్పారు. అలిగినవారికి కౌన్సిలింగ్ ఇస్తామని, వినకపోతే కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అందరినీ కలుపుకుని వెళ్లడమే నాయకుడి లక్షణం అంటూ వ్యాఖ్యానించారు. ఇక కడప జిల్లా జడ్పీ చైర్మన్ పదవి తన అన్న కుమారుడికి దక్కకపోవడంపై ఆదినారాయణ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

పదవి బీజేపీకే ఇస్తామని చివరి 5నిమిషాల్లో మాట మార్చారని ఆదినారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమిలో చెప్పేది ఒకటి చేసేది మరొకటి అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే లోకేష్, చంద్రబాబుతో విడివిడిగా చర్చలు జరిగాయని కానీ చర్చల తరవాత కూడా తాను సంతృప్తి చెందలేదన్నారు. తాను తలుచుకుంటూ 20 నిమిషాల్లో రాజకీయసమీకరణాలు మారిపోతాయని హెచ్చరించారు. రాజీనామా చేసేందుకు కూడా తాను వెనకాడనని, ఢిల్లీలో హైకమాండ్‌కు పరిస్థితి వివరించిన తరవాత తన రాజీనామాపై ప్రకటన చేస్తానని తెలిపారు. ఇక ఇప్పుడు చంద్రబాబు అలకలపై చేసిన కామెంట్లతో ఆదినారాయణ రెడ్డి ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

కంపెనీలను తెచ్చేది గూండాయిజంతోనా?

న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): హైదరాబాద్ గచ్చిబౌలిలోని మెటా కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న బ్రాండ్ హైదరాబాద్?ను ఎన్నో ఏళ్ల పాటు శ్రమించి, పరిశ్రమలకు అనుకూలమైన విధానాలతో ఎంతో కష్టపడి నిర్మించామని కేటీఆర్ గుర్తు చేశారు. నగరంలోని మెటా కార్యాలయాన్ని ధ్వంసం చేయడాన్ని కాంగ్రెస్ గూండాలు ఏదో గొప్ప పనిగా భావిస్తున్నారని, ఆ మూర్ఖులు దాని గురించి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

రాహుల్ ఇదేనా మీ విధానం?:

గడిచిన మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని మెటా లాంటి ఒక్క పెద్ద కంపెనీనైనా హైదరాబాద్‌కు తీసుకురాగలిగారా? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ.. దేశంలోకి కంపెనీలను తీసుకొచ్చే మీ విధానం ఇదే విధమైన గూండాయిజమా? అని నిలదీశారు. భారత్‌లోనే మెటాకు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, తాము సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్లే ఆ సంస్థ మన నగరాన్ని ఎంచుకుందని కేటీఆర్ ట్వీట్?లో పేర్కొన్నారు. నిన్న జరిగిన దాడిలో కేవలం ఆఫీసు అద్దాలు మాత్రమే పగలలేదని, బ్రాండ్ హైదరాబాద్?పై ఉన్న నమ్మకం కూడా బద్దలైందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

భారత్‌ను సైడ్ ప్లేయర్‌గా మార్చారు!

మొదటి పేజీ తరువాయి

పాక్ విద్యార్థి ప్రశ్నకు రాహుల్ సమాధానం

ఇదే సమావేశంలో ఒక పాకిస్థానీ విద్యార్థి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఉభయ దేశాలు కలిసి పనిచేసే అవకాశం ఉందా అన్నదానికి రాహుల్ సూటిగా స్పందించారు. మన దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం పాకిస్థాన్ ఆపేంత వరకు చర్చలు అసాధ్యమని, అమాయకులు ప్రాణాలు కోల్పోతుంటే సంభాషణలు జరపలేమని, ఉగ్రవాదం ఆగిన క్షణమే చర్చలు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అలాగే ఇజ్రాయెల్‌తో రక్షణ, దౌత్య సంబంధాలను కొనసాగించాలని, అక్టోబర్ దాడులను ఖండిస్తూనే గాజా చర్యలను విమర్శించాల్సి ఉంటుందని, 150 కోట్ల జనాభా కలిగిన భారత్‌కు మన ప్రయోజనాలే ప్రధానమని పేర్కొన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం.. 'పాక్ అభిమాని' అంటూ కౌంటర్

విదేశీ గడ్డపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ అధికార ప్రతినిధులు సీఆర్ కేశవన్, ప్రదీప్ భండారీ మాట్లాడుతూ, దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా దెబ్బతీసేలా రాహుల్ మాట్లాడటం అత్యంత హేయమని, ఏ నిజమైన భారతీయుడూ ఇలా మాట్లాడడని విమర్శించారు. రాహుల్ గాంధీకి భౌగోళిక రాజకీయాలపై ఏమాత్రం అవగాహన లేదని, ప్రతి వేదికపైనా ఆయన పాకిస్థాన్ అభిమానిలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రష్యా, ఉక్రెయిన్, ఇరాన్‌లతో భారత్ సమతూకంతో వ్యవహరిస్తోందని, 26/11 ముంబై దాడుల తర్వాత యూపీఏ ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తుచేసుకుంటేనే కాంగ్రెస్ వైఖరి ఏమిటో తెలుస్తుందని కౌంటర్ ఇచ్చారు.

బియ్యం ధరలకు సర్కార్ కళ్లెం!



మొదటి పేజీ తరువాయి

మిల్లర్లు, డీలర్లకు కొత్త నిబంధనలు

బియ్యం నిల్వలను నియంత్రించేందుకు మిల్లర్లు, డీలర్లకు ప్రభుత్వం పరిమితులు విధించింది. ప్రతి సంస్థ తమ వద్ద అందుబాటులో ఉన్న బియ్యం నిల్వల వివరాలను కేంద్ర ప్రభుత్వ ఫుడ్ స్టాక్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా ప్రతి శుక్రవారం నిల్వల వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని స్పష్టం చేసింది. నిల్వలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ఈ చర్యలు చేపట్టింది. బియ్యం నిల్వలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం, తప్పుడు వివరాలు నమోదు చేయడం, రికార్డుల్లో అవకతవకలకు పాల్పడటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించనుంది. ఇలాంటి చర్యలకు పాల్పడే మిల్లర్లు, డీలర్లు, ఇతర వ్యాపార సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనుంది. నిల్వల వివరాల్లో పారదర్శకత పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

తనిఖీలకు అధికారులకు ప్రత్యేక మార్గదర్శకాలు

బియ్యం నిల్వలపై పర్యవేక్షణ పెంచేందుకు అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. బియ్యం నిల్వలు ఎక్కడ ఉన్నా తనిఖీ చేసే అధికారం అధికారులకు కల్పించింది. గోదాములు, ఇతర నిల్వ కేంద్రాలతో పాటు వాహనాలు, నౌకల్లో ఉన్న బియ్యం నిల్వలను కూడా తనిఖీ చేయవచ్చు. నిల్వల పరిమితులను ఉల్లంఘిస్తున్నారా? నిర్ణయించిన ధరల కంటే అధికంగా విక్రయిస్తున్నారా? అనే అంశాలను అధికారులు పరిశీలించనున్నారు. రాష్ట్రంలో బియ్యం ధరలు నియంత్రణలో ఉండేలా చూడటంతో పాటు అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలను అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో మిల్లర్లు, డీలర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

వరంగల్‌కు మెగా సిటీ హంగులు!

మొదటి పేజీ తరువాయి

వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, వరంగల్ కోట కందకం పునరుద్ధరణ, హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు, ప్రధానంగా టెక్స్‌టైల్ పార్కులకు వినియోగించడం ద్వారా మంచినీటి వనరులపై ఒత్తిడి తగ్గించేందుకు అవకాశముంది.

పట్టణాల్లో తాగునీటి సరఫరా, నీటి శుద్ధి, పంపింగ్ వ్యవస్థల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించే అంశాలపై చర్చించారు. వరంగల్ మెగా సిటీ ఎకనామిక్ రీజియన్ పరిధిలో వ్యర్థాల నుంచి 10 నుంచి 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనను సమీక్షించారు. బయో సీఎన్‌జీ ఉత్పత్తి, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుపై చర్చించారు.

ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం, వరద ముప్పును నివారించడం, పురపాలక సంస్థల నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సీఎంవో కార్యదర్శి మాణిక్ రాజ్, పురపాలక శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి పాల్గొన్నారు.

గులాబీ జోరు.. కాంగ్రెస్ బేజారు!

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని, ప్రభుత్వంలో రూ. 5 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వయంగా ఆరోపించారని గుర్తు చేశారు. అలాగే, పనులు జరగాలంటే 20 శాతం కమీషన్ ఇవ్వాల్సి వస్తోందని మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగానే వ్యాఖ్యానించారని ప్రస్తావించారు. సొంత ఎమ్మెల్యేలే తిరగబడుతుండటంతో సీఎం అసహనానికి లోనై, తన పార్టీ ఎమ్మెల్యేలకే పిచ్చి కుక్క కరిచిందని, వారిని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్చాలని విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు..

గతంలో కేసీఆర్ అభివృద్ధితో హైదరాబాద్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని, నగరాన్ని చూసి న్యూయార్క్‌లో ఉన్నానా అని సూపర్ స్టార్ రజినీకాంత్ సైతం ప్రశంసించారని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిందని ఆరోపించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో లేని నీటి కష్టాలు, కరెంట్ కోతలు ఇప్పుడు మళ్లీ మొదలయ్యాయని; కేసీఆర్ ఉచిత నల్లా ఇస్తే, ఇప్పుడు అది ఉత్త నల్లాగా మారిందని విమర్శించారు. నగరంలో రోజుకు 80 వేల వాటర్ ట్యాంకర్లను కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, సర్‌ఛార్జీల పేరుతో కరెంట్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచారని మండిపడ్డారు.

పరిశ్రమలు, శాంతిభద్రతలపై వైఫల్యం..

రెండేళ్లుగా రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ శాఖలకు పూర్తిస్థాయి కార్యదర్శులు లేరని, కేవలం చీఫ్ సెక్రటరీకి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించి పరిశ్రమలను ఎలా ఆకర్షిస్తారని ప్రశ్నించారు. గత ఏడాది నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్' సదస్సు ద్వారా ఎన్ని పరిశ్రమలు వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం, మున్సిపల్ శాఖలు ఉన్నప్పటికీ శాంతిభద్రతలు క్షీణించాయని, కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన 10 లక్షల సీసీ కెమెరాలలో ప్రస్తుతం 5 లక్షలు పనిచేయడం లేదని ఆరోపించారు. ఉన్న నగరంలో చెత్త, దోమలు, తాగునీటి సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం 'ఫ్యూచర్ సిటీ' గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

వైద్యం, విద్య, సంక్షేమ పథకాల నిర్వీర్యం..

హైదరాబాద్‌లో తాము 300 బస్తీ దవాఖానాలు, టీ-డయాగ్నస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేసి 147 రకాల పరీక్షలు ఉచితంగా అందించామని, కానీ నేడు ఆసుపత్రుల్లో కనీసం బీపీ, షుగర్ మాత్రలు కూడా దొరకడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ నిలిపివేయడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గిపోయాయని, మూడేళ్లుగా టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం, డాక్టర్ల నియామకాలను పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయకుండా ఆయన కుటుంబ సభ్యులు కార్పొరేట్ స్కూళ్లు ప్రారంభించడం వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. మెగా డీఎస్సీ, రెండు లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వక విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 43 లక్షల పెన్షన్లలో 4 లక్షలు తొలగించి కొత్తగా 4 లక్షలు ఇచ్చారని, రూ. 4 వేల పెన్షన్ హామీతో వృద్ధులను మోసం చేశారని మండిపడ్డారు.

కేంద్రం వివక్ష.. బడే భాయ్, చోటే భాయ్ బంధం..

రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా సాయం చేయలేదని, కనీసం కరువు బృందాలను కూడా పంపలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నిధులు, బృందాలను పంపుతూ తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపుతోందని ఆరోపించారు. 'బడే భాయ్ - చోటే భాయ్' (బీజేపీ, కాంగ్రెస్) బంధానికి తెలంగాణ ప్రయోజనాలు బలవుతున్నాయని, ఈ రెండు పార్టీల తీరుతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ వైపే చూస్తున్నారని వారు స్పష్టం చేశారు.

పల్నాడు వాటర్ గ్రిడ్: సీఎం రేవంత్ రెడ్డికి కవిత అల్టిమేటం

న్యూస్ డెస్క్, 21 నవంబర్ (తెలుగు గళం): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి జలదోపిడీకి తెరలేపిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రజాభవన్‌కు చంద్రబాబును పిలిచి కాళ్లు కడిగి, గురుదక్షిణగా మన రాష్ట్ర నీళ్లను ఏపీకి అప్పగించారని ఆరోపించారు. నాగార్జున సాగర్‌పై ఏపీ అక్రమంగా నిర్మిస్తున్న 'పల్నాడు వాటర్ గ్రిడ్' ప్రాజెక్టును వారం రోజుల్లోగా ఆపకపోతే, వేలాది మందితో సాగర్ డ్యామ్‌ను ముట్టడిస్తామని కవిత ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ఆ సమయంలో జరిగే పరిణామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రొటోకాల్స్ విస్మరించి రేవంత్ ఒప్పందాలు: సీఎం రేవంత్ రెడ్డి అన్ని రకాల ప్రొటోకాల్స్‌ను పక్కనపెట్టి వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ని


అభివృద్ధిని విస్మరించి కల్లు తాగిన కోతిలెక్క

పిచ్చికూతలు కూస్తున్న రేవంత్ రెడ్డి: తాటికొండ రాజయ్య

- కడియం శ్రీహరి అంటే కమిట్‌మెంట్ కాదు.. కమిషన్స్
- అభివృద్ధి పనుల అంచనా వ్యయాలు పెంచి కమీషన్లు దండుకుంటున్నాడు
- జఫర్గడ్ చుట్టూ రోడ్డు, లక్ష్మీనరసింహస్వామి గుట్టపైకి రోడ్డు నిర్మించిన ఘనత నాదే
- కడియం శ్రీహరీ బహిరంగ చర్చకు సిద్ధమా!అంటూ రాజయ్య సవాల్

జఫర్గడ్, నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిని విస్మరించి కల్లు తాగిన కోతిలెక్క పిచ్చికూతలు కూస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపితే, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతోందని అన్నారు. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పురుషులపై డబుల్ ఛార్జీల భారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రజలు కోరని ఫోర్త్ సిటీ, హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతోందని మండిపడ్డారు.జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇదే సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కూడా రాజయ్య తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కడియం శ్రీహరి అంటే కమిట్‌మెంట్ కాదని..కమిషన్లేనని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తల శ్రమతో గెలిచి, కేవలం తన కుమార్తె రాజకీయ భవిష్యత్తు, వ్యక్తిగత స్వార్థం కోసమే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెబుతున్న ఆయన జఫర్గడ్ మండలంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చూపించాలని సవాల్ విసిరారు.గతంలో తాను మంజూరు చేయించిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనా వ్యయాలను కడియం శ్రీహరి భారీగా పెంచి కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకుంటున్నారని రాజయ్య ఆరోపించారు.రాష్ట్రంలో కమీషన్లు లేనిదే పనులు జరిగే పరిస్థితి లేదని, 20 నుంచి 30 శాతం వరకు కమీషన్లు ఇస్తేనే బిల్లులు మంజూరవుతున్నాయని విమర్శించారు. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని, అధికార పార్టీలోని నాయకులే బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నారని అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మోడల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాలలు, జ్యోతిరావు పూలే గురుకులాలు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మహిళా డిగ్రీ కళాశాల వంటి విద్యాసంస్థలను తన హయాంలోనే ఏర్పాటు చేశామని రాజయ్య తెలిపారు. ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో కేవలం గ్రావెల్ కోసమే రూ.17 కోట్ల అంచనా వ్యయం రూపొందించారని ఆరోపించారు. స్థానికంగా ఇసుక, మొరం అక్రమంగా తవ్వుతూ సమీపంలోని పాఠశాలలు, అనాథ ఆశ్రమాలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు.ఉప్పుగల్ రిజర్వాయర్, లింగంపల్లి రిజర్వాయర్ కాలువల నిర్మాణ పనులకు సంబంధించిన అంచనా వ్యయాలను పెంచి కాంట్రాక్టర్ల నుంచి భారీగా కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. తాను రూ.37.50 కోట్లతో మంజూరు చేయించిన స్టేషన్ ఘన్‌పూర్ 100 పడకల ఆసుపత్రి నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.45.50 కోట్లకు పెంచారని, అయినప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు.జఫర్గడ్‌లో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కూడా తన హయాంలోనే నిర్మించినట్లు గుర్తుచేశారు.జఫర్గడ్ మండల అభివృద్ధిలో తన హయాంలో చేపట్టిన పనులను రాజయ్య ప్రత్యేకంగా ప్రస్తావించారు. జఫర్గడ్ మండల కేంద్రం చుట్టూ రోడ్డు నిర్మించిన ఘనత తనకే దక్కుతుందని తెలిపారు. జఫర్గడ్ గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు సులభంగా చేరుకునేందుకు కొండపైకి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు తన హయాంలో ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు.రాష్ట్రంలో కాంట్రాక్టర్లు, సర్పంచులు తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజయ్య అన్నారు.బిల్లులు చెల్లించకపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారి పెన్షన్లను రద్దు చేసి తమ అనుచరులకు కేటాయిస్తున్నారని ఆరోపించారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 23 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి పూర్తి చేయించానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు రావాలంటే కమిటీలకు రూ.50 వేల వరకు లంచం ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని ఆరోపించారు.జనగామ జిల్లా ఏర్పాటు, స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, వేలేరు, చిల్పూరు మండలాల ఏర్పాటు, 34 నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు తన హయాంలోనే జరిగాయని రాజయ్య గుర్తుచేశారు. తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టామని



తెలిపారు.ఆకేరుపై రూ.12 కోట్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జి, రూ.5 కోట్లతో చెక్‌డ్యామ్, 50 పడకల ఆసుపత్రి, డయాలసిస్ కేంద్రం, జఫర్గడ్ కోట అభివృద్ధి, రైల్వే అండర్‌పాస్ వంటి అనేక అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని వివరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధించిందని, కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జఫర్గడ్ మండలం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. అభివృద్ధి విషయంలో తనకు, కడియం శ్రీహరికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు.తన ఎమ్మెల్యే హయాంలో పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన పర్యటించి ప్రజల మధ్య కూర్చొని వారి సమస్యలను తెలుసుకున్నానని రాజయ్య తెలిపారు.సంక్షేమ హాస్టళ్లలో నిద్రిస్తూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు.మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు కూడా బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని గుర్తుచేశారు.కడియం శ్రీహరికి రాజయ్య బహిరంగ సవాల్ విసిరారు. ఏ గ్రామానికి వచ్చినా, ఏ తండాకు వెళ్లినా గ్రామ నడిబొడ్డున కూర్చొని అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు.తన హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ఎమ్మెల్యే హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రజల సమక్షంలో చర్చిద్దామని సవాల్ విసిరారు. 2004 వరకు మాత్రమే కడియం శ్రీహరి ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆ తర్వాత తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,కన్వీనర్ పెంతల రాజకుమార్,మండల సమన్వయ సమితి సభ్యులు యారా సోమిరెడ్డి,మారేపల్లి కరుణాకర్, కొత్వాల్ కుమార్, నాయిని నరేష్, గండి నజిర్, పిన్నింటి విజయ్,ఉప-సర్పంచులు కలకోట మనోహర్, రాజు, పులి ధనుంజయ్,గబ్బెట కొమురయ్య,సింగరపు శ్రీధర్,నల్లతీగల రవి,మేరుగు రమేష్,ఎండి బషీర్, సొన్నాయిల నాగరాజు,కొంతం నగేష్ తిరుమల్ రెడ్డి లతో పాటు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాటికొండ రాజయ్యకు సొన్నాయిల నాగరాజు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



జఫర్‌గఢ్, నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం తమడపల్లి-జి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 9వ వార్డు సభ్యుడు సొన్నాయిల నాగరాజు తన వివాహ ఆహ్వాన పత్రికను స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు అందజేశారు.శనివారం జఫర్‌గఢ్ మండల కేంద్రంలో పర్యటించిన తాటికొండ రాజయ్య, విలేకరుల సమావేశం అనంతరం నాగరాజు అందజేసిన వివాహ ఆహ్వాన పత్రికను స్వీకరించారు.ఈ సందర్భంగా నాగరాజు రాజయ్యతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులను స్వయంగా కలిసి తన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.నాగరాజు, సంధ్యల వివాహం ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం 9.19 గంటలకు జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఘన్‌పూర్ రోడ్డులో ఉన్న మాంగళ్య గార్డెన్స్‌లో జరగనుంది.వివాహానికి విచ్చేసే బంధుమిత్రుల కోసం విందు ఏర్పాటు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తమడపల్లి-జి గ్రామానికి చెందిన మారపల్లి కరుణాకర్, ముహమ్మద్ బషీర్, కొంతం నగేష్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి కన్వీనర్ పెంతల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ అభ్యర్థుల కోసం గ్రాండ్ మాక్ టెస్ట్ నిర్వహణ

కాకతీయ యూనివర్సిటీలో 300 మంది అభ్యర్థులతో మాక్ టెస్ట్



వరంగల్ నవంబర్ 21(తెలుగు గళం న్యూస్)

సమీక్షా అకాడమీ హైదరాబాద్, వరంగల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్, కాకతీయ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఐ రిక్రూట్‌మెంట్ అభ్యర్థుల కోసం గ్రాండ్ మాక్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ మాక్ టెస్ట్‌కు సుమారు 300 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షల సన్నద్ధత, ఎస్ఐ రిక్రూట్‌మెంట్ విధానం, పరీక్షల్లో విజయ సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రొఫెసర్ గణేష్ అభ్యర్థులకు విలువైన సూచనలు, సమాచారాన్ని అందించారు.ఈ సందర్భంగా సమీక్షా అకాడమీ డైరెక్టర్లు డాక్టర్ కె. వాసు, ఎ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..అభ్యర్థులకు మరింత మెరుగైన పరీక్షా అనుభవాన్ని అందించేందుకు ఈ గ్రాండ్ మాక్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 24, 26 తేదీల్లో మరో రెండు గ్రాండ్ మాక్ టెస్టులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజిరెడ్డికి ఇమ్మానియేల్ రాజ్ నివాళులు



జనగామ/చిల్పూర్ నవంబర్ 21(తెలుగు గళం న్యూస్)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందిన నష్కల్ గ్రామానికి చెందిన పుల్యాల రాజిరెడ్డి మృతదేహానికి యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు.స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిరా కుమారుడైన ఇమ్మానియేల్ రాజ్, గ్రామానికి చేరుకుని రాజిరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.రాజిరెడ్డి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శాగంటి మణి, నష్కల్ గ్రామ సర్పంచ్ శాతబోయిన రాజు, మాజీ ఎంపీటీసీ మోడెం స్వామి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బత్తిని ఎల్లా గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోతి రాజు, కాంగ్రెస్ నాయకులు మోడెం రాంబాబు, మోడెం సునీల్, బంక చందర్, పెంజర రవి తదితరులు పాల్గొన్నారు.రాజిరెడ్డి మరణం నష్కల్ గ్రామానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించాలి

హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులకు సీపీఎం వినతి



జంగమ్మెట్ నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

జంగమ్మెట్ డివిజన్ పరిధిలోని ఎం.సి.హెచ్. క్వార్టర్స్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించాలని సీపీఎం పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సీపీఎం జంగమ్మెట్ డివిజన్ కార్యదర్శి ఏ. కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ డివిజన్-2 జనరల్ మేనేజర్ సన్యాసిరావును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణా నాయక్ మాట్లాడుతూ..ఎం.సి.హెచ్. క్వార్టర్స్‌లో సుమారు 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఎస్సీ కుటుంబాలకు ఇటీవల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయని తెలిపారు. అయితే ఇళ్లకు ఇప్పటివరకు తాగునీటి కనెక్షన్లు లేకపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండేళ్లుగా పక్క ఇళ్లలోని నల్లా కనెక్షన్ల ద్వారా నీటిని తెచ్చుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు నల్లా కనెక్షన్లు మంజూరు చేసి, మంచినీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంగీత, కుమార్, జంగయ్య, అరుణ, మమత, వసంత, రేణుక, స్వర్ణలత, యాదమ్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవన భద్రతకు ప్రభుత్వాలు భరోసా కల్పించాలి

- బీమా, పరిహారం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం
- ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్‌లో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

దేశ సంపద సృష్టిలో, ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడంలో మత్స్యకారుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి మత్స్యకారుల జీవన భద్రతకు భరోసా కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ విమర్శించారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శనివారం స్టేషన్ ఘన్‌పూర్ జలాశయంలో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జలాశయం కట్టపై నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు నీల సోమన్న సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మునిగెల రమేష్ మాట్లాడుతూ..మత్స్యకారులు నిత్యం చెరువులు, జలాశయాలు, నదుల్లో అనేక ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రాణాలను పణంగా పెట్టి చేపల వేట సాగిస్తున్నారని అన్నారు.సమాజానికి పోషకాహారాన్ని అందిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్న మత్స్యకారులకు కనీస భద్రత, సామాజిక గౌరవం, ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారులందరికీ సమగ్ర ప్రమాద, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే ఆర్థిక పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు జీవనోపాధి కోల్పోకుండా ప్రభుత్వాలే బాధ్యత తీసుకోవాలన్నారు.చేపలకు గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఘన్‌పూర్ జలాశయం వద్ద చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, చేపల శుద్ధి కేంద్రాలు, శీతల నిల్వ కేంద్రాలు, విక్రయ పరిశ్రమలను నిర్మించాలని డిమాండ్ చేశారు. మత్స్యకార యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలని, చేపల వేటకు అవసరమైన భద్రతా పరికరాలు, ఆధునిక వలలు, పడవలను రాయితీపై అందించాలని కోరారు.చేపల వేట సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ వైద్య సహాయం అందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మత్స్యకారుల పిల్లలకు విద్య, ఉపకార వేతనాలు, ఉన్నత విద్యలో ప్రత్యేక ప్రోత్సాహకాలు



కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు, జలాశయాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో చేప పిల్లల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.మత్స్యకారుల సంక్షేమం ప్రభుత్వ హామీలకే పరిమితం కాకుండా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని మునిగెల రమేష్ డిమాండ్ చేశారు.మత్స్యకారుల హక్కుల సాధన కోసం సంఘం ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని, మత్స్యకారులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గోనెల వెంకన్న, సహకార సంఘం అధ్యక్షుడు నీల సోమన్న, మునిగెల సంపత్, గోనెల ఉప్పలయ్య, గోనెల చందు, మునిగెల కుమారస్వామి, గోనెల రంజిత్, గోనెల రాజు, మునిగెల యాదగిరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి రైతు వేదికలో ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సందర్భంగా షేక్ జానీ బాబా మాట్లాడుతూ..కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.కుటుంబంలోని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు.రేషన్ కార్డు కలిగిన అర్హులైన కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు సమయంలో రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులను శివునిపల్లి రైతు వేదికలో అందజేయాలని సూచించారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ గుర్రం హైమా రమేష్, ఎం.డి. అష్టల్, రాజేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే
ఇందిరమ్మ జీవిత బీమా లక్ష్యం

: మహమ్మద్ ఫక్రుద్దీన్ (గ్రామ సర్పంచ్)



సత్తుపల్లి/ వేంసూరు, నవంబర్21, (తెలుగుగళం) న్యూస్: పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని వేంసూరు గ్రామ సర్పంచ్ ఎండీ ఫక్రుద్దీన్ శనివారం అంబేద్కర్ నగర్‌లో ప్రారంభించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం పథకం ప్రయోజనాలు, నిబంధనలపై అవగాహన కల్పించి, లబ్ధిదారుల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో: గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెల్లి నరసింహాస్వామి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కిషోర్, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



స్టేషన్ ఘనపూర్, తెలుగుగళం, నవంబర్ 21:

శివునిపల్లిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత కార్యదర్శి గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి జనగాం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఏర్పడి నేటికి 12సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ముదిరాజ్ కుల బంధువులందరికి హార్ధిక శుభాకాంక్షలు తెలియచేస్తూ, నవంబర్ 21,2014 లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ఏంఎల్ సి డా.బండా ప్రకాష్ ముదిరాజ్ అధ్యక్షతన తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం చెందిందని, ఆరోజు నుండి నేటి వరకు ముదిరాజ్ జాతి సమగ్రాభివృద్ధి కొరకు నిరంతర శ్రమ కొనసాగిస్తుందని ముదిరాజ్ జాతి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక ముదిరాజ్ ముద్దుబిడ్డ పాటుపడాలని,నవంబర్ 21 మత్స్యకార దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషించాల్సిన విషయం అని ముదిరాజ్ జాతి అభివృద్ధి కొరకు ముదిరాజుల ఐక్యతే బలమని, జాతి సమగ్ర అభివృద్ధి కొరకు ముదిరాజులందరూ పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ డైరెక్టర్ బూర్ల శంకర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ చెన్నూరి వెంకటేశ్వర్లు ముదిరాజ్, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు పిట్టల అనిల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శాగ సురేష్ ముదిరాజ్ సభ్యులు నీల శివలింగం దారం నాగరాజ్, పిట్టల రమేష్ , రేగుల రాకేష్, బూర్ల తిరుపతి, గోరంట్ల హర్షవర్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



3వ వార్డులో పథకాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి
ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ సీహెచ్ రాజశేఖర్ రెడ్డి

జనగామ, నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సీహెచ్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా, మున్సిపల్ మేనేజర్ పి. ప్రభాకర్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో జీవిత బీమా ఎంతో కీలకమని పేర్కొన్నారు.కుటుంబ పెద్ద అనుకోని ప్రమాదానికి గురైనా, అకాల మరణం సంభవించినా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రక్షణగా నిలుస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని పిలుపునిచ్చారు.వార్డులోని అర్హులందరికీ పథకం అందేలా రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోపి, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు గుంటుక దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు మార్తల ప్రభాకర్, గొట్టం శ్రీధర్ రెడ్డి, సీపీఎం శాఖ కార్యదర్శి గుండు శశిరేఖ, బీఆర్ఎస్ నాయకులు కాంటూరి అంజాజి, బీజేపీ నాయకులు కే. బాలసుబ్రమణ్యం (శివ), వార్డు ప్రముఖులు భోగ భాస్కర్, బత్తిని నరసింహులు, ఆలూరి రమేష్, సిరివెల్లి, ఓగలబోయిన బాల కనకయ్య, కర్రె రాములు, ఉలిగిల్ల చంద్రయ్య, తోకల మార్తా, ఉలిగిల్ల స్వరూప, రాంప్రసాద్, మేకల గణేష్, బిట్ల రవి, గర్దాస్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే వార్డు అధికారులు నిఖిల్ రెడ్డి, తిప్పారపు యాకుబ్, ఆర్పీ దుంబాల రేవతితో పాటు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు హాజరయ్యారు.

జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత

ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు.. గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలి





జఫర్‌గఢ్, నవంబర్ 21 (తెలుగు గళం న్యూస్)

పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరిచి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శనివారం జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ చేపట్టారు. స్టేషన్‌కు చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో ఆమె ఉసిరి మొక్కను నాటారు. ఆ తర్వాత స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల పురోగతిని పరిశీలించి పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా సీపీ ఎన్. శ్వేత మాట్లాడుతూ..ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే స్పందించాలని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గంజాయి వినియోగం, అక్రమ విక్రయాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యత ఇవ్వాలని, రోజూ వ్యాయామం చేస్తూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని హితవు పలికారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, వర్ధన్నపేట సీఐ వై. సంజీవరావు, జఫర్‌గఢ్ ఎస్ఐ బొల్లం వినయ్ కుమార్, వర్ధన్నపేట ఎస్ఐ బోగం ప్రవీణ్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణగిరిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం.. ప్రారంభించిన సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి



ధర్మసాగర్, (తెలుగు గళం) నవంబర్ 21:

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి ప్రారంభించారు. గ్రామంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించి కొనుగోళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లెపురెడ్డి సంధ్యా రాజిమారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రంజిత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పింగళి బాపిరెడ్డి, బుద్దె రమేష్, కరుణాకర్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి ప్రతిభా పరీక్షలో కందుకూరు జెడ్పీహెచ్ఎస్‌కు ప్రథమ స్థానం



సత్తుపల్లి/ వేంసూరు, నవంబర్21, (తెలుగుగళం) న్యూస్: వేంసూరు మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. కుంచపర్తి జెడ్పీహెచ్ఎస్ ద్వితీయ, మర్లపాడు జెడ్పీహెచ్ఎస్ తృతీయ స్థానాల్లో నిలిచాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ వివేకానంద విద్యాలయం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

విజేతలకు ప్రధానోపాధ్యాయుడు సుధాకరరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో: జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు రామకృష్ణ, పురుషోత్తం, మండల కన్వీనర్ బి.కె. నరసింహారావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కందుకూరు పాఠశాలల్లో బాలల హక్కుల వారోత్సవాలపై అవగాహన"



సత్తుపల్లి/వేంసూరు, నవంబర్21, (తెలుగుగళం) న్యూస్: బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి సమక్షంలో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభిప్రాయాలు వ్యక్తం చేసే హక్కు, భాగస్వామ్య హక్కులపై వివరించారు. బాలల సహాయవాణి 1098 వినియోగం, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను పర్యవేక్షకురాలు వసంతరాణి వివరించారు. 18 ఏళ్లు నిండకుండా బాలికలకు వివాహాలు చేయరాదని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, బాగా చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో: పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు సుశీల, ఎలిజబెత్, చామంతి, అందకుమారి, జయమ్మ, మారేషు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



స్టేషన్ ఘనపూర్, తెలుగు గళం, నవంబర్ 21:

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివునిపల్లి మండల స్థాయి 'చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ - 2026' అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కుసుమ రమేష్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మూఢనమ్మకాలను వీడి, ప్రతి విషయాన్ని సైన్స్ కోణంలో ఆలోచించేలా ప్రోత్సహించడంలో జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి పోటీలు ఎంతో దోహదపడతాయని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ చిక్కుడు శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ, ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, మేధస్సు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు యాదగిరి, శర్మ, రవి, శ్రీకాంత్ తదితరులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో విభాగాల వారీగా విజేతలుగా నిలిచిన పాఠశాలల వివరాలు:ప్రభుత్వ విభాగంలో ప్రథమ స్థానం జెడ్పీహెచ్ఎస్ చాగల్ ,గురుకుల విభాగంలో ప్రథమ స్థానం మైనారిటీ సంక్షేమం ఘనపూర్ ప్రైవేట్ విభాగంలో ప్రథమ స్థానం సెయింట్ మేరీ కైవసం చేసుకున్నాయి. మండల స్థాయిలో గెలుపొందిన ఈ పాఠశాలల జట్లు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించాయి. విజేతలకు ముఖ్య అతిథులు, నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.